
## రాళ్లతో చేయబడిన హస్తకళా రూపాలు

శిల్పకళలో దక్షిణ భారత దేశానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది. ఉదాహరణకు




నల్లరాతి పైన చెక్కబడిన శిల్పాలను ఇప్పటికీ మహాబలిపురం, చెంగల్పట్టు జిల్లా పరిసర ప్రాంతాల్లో తయారుచేస్తున్నారు. పిండిరాతిలో చెక్కబడే శిల్పాలు పుదుచ్చేరి, కడలూరు, సేలం ప్రాంతాల్లో చేస్తున్నారు.

## కొయ్యతో చేసే కళారూపాలు

కొయ్య కూడా హస్తకళా రూపాల తయారికి ఉపయోగపడుతోంది. కొయ్యముక్కల్ని ఉలితో చెక్కి రకరకాల ఆకారాల్ని తయారుచేస్తారు. వీటినే కొయ్యబొమ్మలు అంటారు. ఈ కళ చాలా ప్రాచీనమైంది.









## తంజావూరు చిత్రకళ

బంగారు రేకులో, అరుదైన రాళ్ళను పొదిగి, సహజమైన రంగులు వేసి హస్తకళా నైపుణ్యంతో కూడిన కళ తంజావూరు చిత్రకళ.





తమిళనాడు చాలా సూక్ష్మమైన పనితనంతో కూడిన కాంచీపురం పట్టు చీరలకు, పత్తి, ఇతర వస్త్రాలకు ప్రసిద్ధి. నేతపని చేసేవారి ఇళ్ళల్లో మగ్గాలు ఉంటాయి. ఒక పట్టుచీర నేయడానికి సుమారు 30-40 రోజులు పడుతుంది.





## పత్తి వస్త్రాలు

పత్తి వస్త్రాల్ని చేనేత మగ్గాల్లో నేస్తారు. కోయంబత్తూరు, ఆరణి, తంజావూరు, ఈరోడు, కరూరు, మధురై పత్తి వస్త్రాలకు ప్రసిద్ధిపొందాయి.






క్లుప్తంగా చెప్పాలంటే తమిళనాడులో చేతి వృత్తులు అభివృద్ధి చెందుతున్నాయి. నేటి అభివృద్ధికి, సాంకేతిక పరిజ్ఞానానికి తగినట్లుగా చేతివృత్తులు మారుతున్నాయి. 'పాలియస్టర్' కలిపి 'పాలికాట్' చీరలు నేస్తారు. ప్లాస్టిక్‌తో నారను కలిపి దృఢంగా ఉండేటట్లు చేస్తారు.

మీ పరిసరాల్లో ఉండే హస్తకళా రూపాల్ని గూర్చి తెలుసుకోండి! వాటిని తయారుచేయడం నేర్చుకోండి.



# మూల్యాంకనం


I. **కింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.**

1. హస్తకళ అంటే ఏమి?
2. హస్తకళా రూపాల్ని సాధారణంగా ఏ వస్తువులతో చేస్తారు?
3. తాటి చెట్టు – తాటి ఆకులతో తయారుచేసే వస్తువులు ఏవి?
4. కొబ్బరినారను ఉపయోగించి చేసే వస్తువులు కొన్నింటిని తెల్పండి.
5. వెదురు, పేము మరియు గడ్డిపోచలతో తయారుచేసే ఐదు వస్తువుల్ని తెల్పండి.



II. **జతపరచండి.**

1. ఎరుపు, నలుపు రంగు కలిసిన మట్టి కుండలు – మహాబలిపురం
2. పత్తి కర్మాగారాలు – వేలూరు
3. పిండి రాళ్లలో పనితనం – ఆరణి
4. సముద్రతీర దేవాలయాలు – సేలం



III. **ఖాళీలను పూరించండి.**

1. జనుపనారతో తయారుచేసే హస్తకళారూపాలు_______________.
2. తమిళనాడు హస్తకళలు మన జీవన విధానాన్ని_______________.
3. నారతో చేసే వస్తువుల తయారికి ముఖ్యంగా కావలసింది ___________.
4. రకరకాల శిల్పాలు, వెయ్యిస్తంభాల మండపాలు, రాతి స్తూపాలు మొదలైనవి_______________నందు చూడవచ్చు.
5. _______________ చోళులకాలపు దేవాలయాలలో కనిపిస్తాయి.

**ఉపాధ్యాయులకు సూచన:**


విద్యార్థులకు తమిళనాడులో అరుదైన భాండాగారంగా ఉంటున్న హస్తకళా రూపాలు, కళాత్మక వస్తువుల్ని తెలియజేయండి. అనేక హస్తకళా రూపాల్ని సేకరించమనండి. విద్యార్థులు సేకరించిన వస్తువుల్ని గూర్చి మాట్లాడమనండి. (వస్తువు పేరు, ఎక్కడనుండి తెచ్చారు, దానికి కావలసిన ముడి పదార్థాలు.)

## వెనుతిరిగి చూద్దాం!

ఇంతవరకు చదివిన 15 పాఠాలల్లో జ్ఞాపకం ఉన్న అంశాలను రాద్దాం.

























## ప్రశంసా పత్రం

నేను నాల్గవ తరగతి లోని అన్ని పాఠాల్ని సంతోషంగా చదివి ముగించేశాను.

ఫోటో

పాఠశాల పేరు :

ఉపాధ్యాయుని చేవ్రాలు

విద్యార్థి పేరు :



# 'నేనే చేస్తా, నేనే చేశా'

# ('I can, I did')

## విద్యార్థుల అభ్యసన కృత్యాల నమోదు పట్టిక

విషయం :

| వ.సం. | తేది | పాఠ్యాంశ సంఖ్య | పాఠ్యభాగం | కృత్యాలు | అభిప్రాయ సూచన |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |